# చీకటి తొలగింది

— జూలీ

పకపక నవ్వుతూ ఎగిసిపడే పసిపాపలా ఎగిరెగిరి పడుతోన్న సముద్ర కెరటాలను చూస్తూ తీయని కలలుకంటూ మెత్తని యిసుక తిన్నెలమీద మైమరచి కూర్చున్నారు రాధా మాధవ్‌లు.

మాధవ్ కాలేజీలో లెక్చరర్. రాధ బి.ఏ. ఫైనల్ పరీక్షలు రాసింది. అనుకోకుండా ఓ నిండు పున్నమి రోజు వాళ్ళిద్దరికీ పరిచయం ఏర్పడింది

రాధకు శలవు లిచ్చారు ఎప్పటిలానే ఆ రోజూ వాళ్ళు బీచ్ కెళ్ళారు కాని రాధ మనసంతా ఆ సముద్రంలాగే అల్లకల్లోలంగా వుంది ఇద్దరూ ప్రక్క ప్రక్కనే కూర్చుని వున్నా ఆ క్షణంలో మాత్రం రాధకు వాళ్ళిద్దరిమధ్యా చాలా దూరం వున్నట్లని పించింది

"మాధవ్ !" కలతపడిన మనసుతో "నా కెందుకో భయంగా వుంది"

"ఊఁ !"

"కారణం ?"

"ఈ మూడు సంవత్సరాల నుంచి అల్లుకున్న మన ప్రేమలత నేటినుంచి వేరై పోతుందేమోనని భయంగా వుంది నీకు దూరమై నేను బ్రతకలేను మాధవ్ !"

"పిచ్చిదానా ! అర్థంలేని ఆలోచనతో మనసు పాడుచేసుకోకు. ఈ మూడు సంవత్సరాలలో మన కెన్నో శలవు లొచ్చాయి. అప్పుడు లేని దిగు లిప్పు డెందుకొచ్చింది ?"

"కాదు మాధవ్, వాటికి, వీటికి పోలికే లేదు.

"మనుషులు దూరంగా వున్నా మన ఆత్మ లెప్పుడూ కలిసే వుంటాయి రాధా !" దగ్గరకు తీసుకున్నాడు.

"మా... ధ. వ్ !"

"ఔను రాధా. వాటి నెవరూ విడదీయ లేరు."

"ఇంటవగనుంచి వొచ్చిన లెటర్ను బట్టి చూస్తుంటే నా కిష్టం లేకపోయినా రాజుతో పెళ్ళిచేసేట్లున్నారు. మనసులేని నేనతనితో యెలా సుఖపడగలను మాధవ్ !"

"దైవనిర్ణయ మెలా వుందో అలాగే జరుగుతుంది. బాధపడకు !"

"నీ కెలా చెప్పాలి మాధవ్, ఒక్కనే కోరుకున్న దైవానికి తప్ప మరొకరికి నా హృదయంలో స్థాన మివ్వలేను !"

"అబ్బో ! ఎవరబ్బా ఆ దైవం, ఓసారి చూపిస్తావా," కొంటెగా చూస్తూ అన్నాడు.

"నేను బాధ పడుతుంటె నీ కెగతాళిగా వుంది అంతేనే మరి !" ఉడుక్కుంది.

"రాధా ఈ జన్మకే కాదు జన్మ జన్మలకు ఈ రాధ నా రాధేనని తెల్సు. నీకు తప్ప మరొకరికి నాలో స్థానం లేదు రాధ లేని యీ మాధవ్ లేడని తెల్సుకో

"నేనంత అదృష్టవంతురాలినా మాధవ్ !" అతని హృదయంమీద వాలిపోయింది

"తలుచుకుంటె యీ క్షణాన్నే మనం వొకటి కావచ్చు. కాని కాలేము అటు సంఘాన్ని గాని, యిటు మన పెదలను గాని ఎదిరించే ధైర్యసాహసాలు మనకు లేవు. అందుకు కారణం మన మధ్య నున్న కుల మత భేదాలు. అయినా కలసిన మనసులకు

అవేమి లేవని ఋజువు చెయ్యొచ్చు కాని దానివల్ల ముందు ముందు చాలా అనర్థాలున్నాయి రాధా! మన సుఖం మనం చూసుకోవటంవల్ల మన రెండు కుటుంబాలు నలుగురిలో నగుబాటౌతాయి. మన తర్వాత వాళ్ళ పెళ్ళి పేరంటాలు అవ్వాలంటే ఎన్నో కష్టనష్టాల నెదుర్కోవలసి వస్తుంది. అదేకాదు రేపు మనకు పుట్టిన సంతానానికైనా అదే ప్రశ్న ఎదురౌతుంది. మనసులు కలిసినంతమాత్రాన బైట లోకులు మనసులు కలవవుగా. అందుకే సాధ్యమైనంతవరకు నీకు దూరంగా వుంటున్నాను. నువ్వది తెల్సుకోలేక నా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నావు. నిజం చెప్తే నువ్వు బాధపడతావని చెప్పలే. ఇప్పుడు సమయం వచ్చింది కాబట్టి చెప్పకతప్పటంలేదు." రాధ ఆశ్చర్యపోయింది.

"మనసు మాట కోసం చెప్పవలసి వస్తుంది. నన్నుపార్థం చేసుకో. ఒక్కటి మాత్రం నిజం మన ప్రేమపాశాన్ని ఎప్పుడూ ఎవ్వరూ విడదీయలేరు"

"నేనంత దూరం ఆలోచించలేదు.

"అంతేగాని నిన్ను పెళ్ళాడటం యిష్టం లేక కాదు! తప్పదంటావా నేను సిద్ధం! నీకు నేను కావాలి, నాకు నువ్వు కావాలి. కాని మనకా అదృష్టం లేదు! నాకూ విడిపోవటం తప్పదేమోననిపిస్తుంది."

"మాధవ్! సాధ్యమైనంతవరకు ఈ పెళ్ళి నిరాకరిస్తాను."

"అలాంటి పిచ్చిపని మాత్రం చెయ్యకు నీకు నేను నాకు నువ్వు దూరంగా వున్నా మనసు ఎప్పుడూ కలిసే వుంటాయి రాధా!"

"అలా అని యిష్టం లేని పెళ్ళిచేసుకుని జీవితాన్ని నరకం చేసుకోమంటావా మాధవ్!"

"లేదు. మనసుమార్చుకుని స్వర్గం చేసుకోమంటున్నాను. నువ్వు రాజుని పెళ్ళి చేసుకోవాలి, తప్పదు. అందుకని దానికోసం ఆశపడేకన్నా అందిన దానితో సుఖపడడం మంచిది నామీద నీకేమాత్రం ప్రేమ వున్నా అతన్ని చేసుకుంటానని ప్రమాణం చెయ్! లేదా ఈ మాధవ్ నీకు కన్పించడు. అంతే"

ఒక్క క్షణం రాధ నిశ్చేష్టురాలైంది.

"ఔను రాధా, ఈ మాధవ్ నిర్ణయానికి మారడు."

"అయితే నీ కోసం అలాగే చేస్తాను. కాని రాజుని నేనా దృష్టితో చూడలేను. మధ్య అతన్ని బాధపెట్టటం నాకిష్టంలేదు!"

"అలా అనకు. నీ కోసం కాకపోయినా నీ రక్తం పంచుకుపుట్టిన వాళ్ళకోసమైనా చేసుకోవాలి. తప్పదు రాధా."

"నువ్వు లేకుండా, నిన్ను చూడకుండా బ్రతకలేను మరి."

"పిచ్చిరాధా! ఈ మాధవ్ యెప్పుడూ నీలోనే వుంటాడు! నీతోనే వుంటాడు!"

* * *

వేసవి శెలవుల్లో రాజుతో రాధ పెళ్ళి వైభవంగా జరిగిపోయింది. పెళ్ళికి మాధవ్ కూడా వచ్చాడు. ఒకరినొకరు మూగగా చూసుకుంటూ వచ్చే కన్నీటిని బలవంతాన ఆపుకున్నారు.

రాధ పెళ్ళి జరిగి సంవత్సరం అయింది. మనసు తనువుతో ఆమె రాజుతో మనస్ఫూర్తిగా సంసారం చేయలేక పోతోంది. అప్పుడప్పుడు మాధవ్ దగ్గరనుంచి లెటర్స్ వస్తున్నా వాటిలో విషయాలు మామూలుగానే వుంటున్నాయి. జరిగిపోయిన దాన్ని పూర్తిగా మర్చిపోయినట్టే రాస్తున్నాడు. అది చూసి ఆమె మరీ కృంగిపోతోంది. రాజు ఆమె నెంతో ప్రేమగా చూసుకుంటున్నా, రాధ మాత్రం అతనికి పూర్తి సుఖాన్ని, ఆనందాన్ని అందించలేకపోతుంది.

మనసొకచోట తనువొకచోట వున్న రాధతో సంసారం చేయటం రాజుకు కష్టంగానే వుంది. అయినా నిగ్రహించుకుని సర్దిపెట్టుకు

పోతే గాను.

రాజు యింకా ఆఫీసునుంచి రాలేదు కలత చెందిన మనస్సుతో వున్న రాధ మనశాంతికోసం పెళ్ళి రోజు మాధవ్ బహూకరించిన న్యాయమూర్తులైన రాధా మాధవ్ విగ్రహాన్ని చూస్తూ కూర్చుంది. అది ఆమెకలవాటు.

"రాధా !"

పరధ్యాగా వున్న రాధ ఉలిక్కిపడి చూసింది.

"అపులు సౌ మంది పోతున్నా తెలుసుకో లేనంత పరధ్యానం ఏమిటి ? అప్పట్నించీ పిలుస్తూ వేగలేక వస్తున్నాను." తీక్షణంగా చూస్తూ కిరుపుగా అన్నాడు రాజు.

ఏం సమాధానం చెప్పాలో తెలియక రాధ గబగబా వంటింటి గదిలోకి వెళ్ళింది.

"ఛీ ఛీ ! చూద్దామన్నా ఒక్కనాడూ ఆ ముఖంలో కాంతులు కన్పించవు. ఏమిటా దరిద్రపు ఆలోచనలు ? దేన్ని గురించి పరధ్యానం ? నువ్వు సుఖపడవ్. నన్ను సుఖపెట్టవు. నన్నెందుకిలా యేడిపిస్తున్నావ్ ? ఎప్పుడూ నీ ఆలోచనలు నీవే గాని నొక్క సారైనా నా గురించి ఆలోచించావా రాధా ? నా బాధ యెంత చెప్పుకోను. మన గుట్టు మనకు బైట పెట్టుకుంటే నల్గురిలో అవమానం పాలవ్వాల్సి వస్తుందని యింతవరకు నోరు మూసుకొని పడి వున్నాను. రాను రాను నీ పద్ధతి చూస్తుంటే నా నిగ్రహాన్ని కోల్పోవలసి వస్తుంది. అంత యిష్టం లేనప్పుడు నన్నెందుకు పెళ్ళి చేసుకున్నావ్ ? ఎవర్ని ఏడిపించాలనుకున్నావ్ ? ఇప్పటికైనా మించి పోయిందిలేదు. ఇష్టం లేకపోతే చెప్పు మంచిగానే విడిపోదాం. అంతేగాని అనవసరంగా నన్ను బాధ పెట్టకు." అంటూ రాజు గబగబా బైటకెళ్ళిపోయాడు.

రాజు అన్న ప్రతి మాట ఆమె గుండెల్లో బాణాల్లా గుచ్చుకున్నాయి

"అవును ! రాజు అన్నవన్నీ యదార్థమే ! అలా అని మాధవ్‌ను పూజించిన మనసుతో రాజును పూజించలేను. లోకం దృష్టిలో నేను రాజు భార్యను మాత్రమే! అంతే! నేను వున్నంతవరకు అవతల మాధవ్ పెళ్ళి చేసుకోడు. ఇక్కడ రాజు సుఖపడడు. మరి నేనెందుకు బ్రతకాలి ? ఎవరికోసం బ్రత

## 400 కోట్ల సంవత్సరాల దక్షిణ ధృవ శిల

భూమి కవచంలో ఇంతకుపూర్వం లభించిన అత్యంత ప్రాచీన శిలకన్న 50 కోట్ల సంవత్సరాల పూర్వం నాటి శిలలను అంటార్కిటిక్ ఖండంలో లెనిన్‌గ్రాడ్ భూగర్భ శాస్త్రవేత్త యూరీ కామెనేవ్ కనుగొన్నారు

ఎన్‌డెర్బీ మండలంలో కనిపించిన యీ శిల వయస్సు 400 కోట్ల సంవత్సరాలు. సామాన్యంగా అంగీకరించిన భూమి వయస్సు అదే.

సీసపు ఐసోటోప్ పద్ధతిలో లెనిన్‌గ్రాడ్, కీవ్ పరిశోధనాగారాలలో యీ వయో నిర్ణయం జరిగింది ఈ విధానం చాలా ఖచ్చితంగా, లెక్క చెప్తుంది

ఆయన పరిశీలించినవి "ఎండర్బైట్" పేరు పెట్టిన స్ఫటికాకార బృహచ్ఛిలలు.

అటువంటి శిలానిర్మాణాలే యుక్రేన్, సైబీరియా, గ్రీన్‌లాండ్, ఆఫ్రికా దక్షిణ భాగంలో కూడ కనిపించాయి

ఈ ప్రదేశాలూ, దక్షిణ ధృవ మండలమూ భూగోళంలోని అయిదు ఖండాలకు కేంద్రాలవంటివని కామెనేవ్ చెప్తున్నారు

కాలి! మాధవ్ లేని ఈ రాధ తీగలేని వీణ! దీన్ని మరొకరు పలికించి ఆనందించలేరు. అందుకే ఎవరినీ సుఖపెట్టలేని ఈ శరీరం అనవసరం" అనుకుని తలుపులు దగ్గరకు వేసి బయలుదేరింది రాధ.

* *

అది చల్లని సంధ్యాసమయం.

బాధలను తాత్కాలికంగా మరపింపజేసే చల్లని పిల్లవాయువులు యవ్వనంలోకి అడుగుపెట్టిన కన్నెపిల్లలా అప్పుడే వికసించిన కొన్ని రకాల పువ్వుల గుమగుమలు చూసి, చకచకా వచ్చిన రాధ మనసు బాధలతో మూల్గింది. కొంచెంసేపు పొదరిల్లులా వున్న ఆ లతల మధ్య మెత్తని పచ్చిక మీద కూర్చోవాలనిపించింది. ఓ బరువైన నిట్టూర్పు వదులుతూ అక్కడే చతికిలపడింది రాధ.

ఎదురుగా కృష్ణవేణి నిండుచూలాలులాగా గంభీరంగా వుంది.

"ఇలాంటి చల్లని సమయాలలో తనూ మాధవ్ అక్కడ బీచ్‌లో ఎన్నో సార్లు ఒకరి నొకరు తనివితీరా చూసుకుంటూ, నీలాకాశంలో తళతళలాడే తారకల్ని చూస్తూ ఏవేవో మాట్లాడుకునేవాళ్ళం. ఈనాడందుకు ప్రతిఫలమా యిది?" అని ఓ జీవం లేని నవ్వు నవ్వి అక్కడనుంచి లేచింది.

గంభీరంగా వున్న కృష్ణవేణిని చూసి భయపడింది. కళ్ళు మూసుకుని తల్లీ! మరో జన్మలోనైనా నన్నూ మాధవ్‌ను ఒక్కటిగా చెయ్యి. అతను లేని నా బ్రతుకు చంద్రుడులేని పున్నమిలా వుంది. అందుకే నేను బ్రతకలేను. నన్ను నీలో కలుపుకో!" అంటూ చివరిసారిగా నమస్కారం చేసింది.

అంతలో ఓ బలమైన చెయ్యి ఆమెను గట్టిగా పట్టుకుంది. కంగారు పడుతూ వెనక్కి తిరిగి చూసింది.

మాధవ్ నిలబడి వున్నాడు.

ఒక్కసారిగా ఆమెకు దుఃఖం పొంగి వచ్చింది. అతని హృదయం మీద వాలిపోతూ "మాధవ్ నన్నొదలకు నేనీ లోకంలో బ్రతకలేను నువ్వు లేని యీ రాధ జీవం లేని శరీరం. దయచేసి నన్నొదలకు" అంటూ బావురుమంది.

మాధవ్ విసురుగా ఆమెను అవతలకు నెట్టాడు.

"రాధా, ఇంతవరకు నా రాధ ఎంతో మంచిదనుకున్నాను. నా మీద నా మాట మీద గౌరవముంచి హాయిగా రాజుతో కాపురం చేసుకుంటుందనుకున్నాను. కాని ఇంత నమ్మకద్రోహి అని, ఓ హృదయంలేని [illegible]నాత్మురాలని అనుకోలేదు. నువ్వీ రోజు ఇక్కడికి రమ్మన్నావని వచ్చాను. ఇలాంటిది నేను చూడాల్సి వస్తుందనుకుంటే వచ్చేవాడినే కాదు. ఇందుకేనా నన్ను రమ్మన్నది?"

"మాధవ్!"

"ఏం! బాధగా వుందా? అసలు రాజు దగ్గర నీకేం తక్కువైంది? హృదయానికి హృదయం, ప్రాణానికి ప్రాణం యిచ్చే రాజు నీకు పనికి రాలేదా? సర్వస్వం నువ్వేనని నిన్ను నమ్ముకున్న అతని బ్రతుకేం కావాలి? అగ్నిసాక్షిగా పెళ్ళాడిన అతనే నీ దైవం! అంతేగాని అతన్ని కాదని మరొకరిని దైవంగా పూజిస్తున్న నిన్ను భగవంతుడు కూడా క్షమించడు! క్షమించడు!"

"నువ్వేనా అలా అనేది మాధవ్!"

"అనుమానంగా వుందా? నువ్వు చదువుకుని విజ్ఞాన్ని పొందావనుకున్నానే గాని వున్న వివేకాన్ని కోల్పోయి ఓ మూర్ఖురాలయ్యావనుకోలేదు. విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయిన నీ వంటి ఆడది చావటమే మంచిది. చక్కని వెలుగును చూస్తూ అది చీకటని భ్రమసి ఓ అంధురాలిలా కళ్లు మూసుకు పయనిస్తున్నావు. ఇంకా యేడ్చేందుకు? వెళ్ళి చావు ఇక్కడ నిన్నెవరూ ఆపరు. పో! నా కళ్ళముందు నుంచి పో!" గట్టిగా

అరివాడు

"అన్నీ తెలిసిన నువ్వు కూడా నన్నపార్థం చేసుకున్నావ్! మాటలతోనే చిత్రవధ చేస్తున్నావ్. మాధవ్!"

"వదె వదె ఆ పేరుపెట్టి నన్ను పిలవకు! అసలు నీకూ నాకూ యేమిటి సంబంధం?"

"అంతేనా మాధవ్!"

"ఔను! ఈ మాధవ్ నువ్వు కళ కళలాడుతూ పచ్చగా సంసారం చేసుకుంటుంటే కళ్ళారా చూసి ఆనందించాలను కున్నాడు. రాజూ నువ్వూ చిలకాగోరింకల్లా ముచ్చటగా తిరుగుతుంటే చూసి సంతోషించాలను కున్నాడు నీ ముందున్న మాధవ్ నువ్వు కోరే మాధవ్ కాదు వాడే నాడో చచ్చి పోయాడు. ఈ మాధవ్ స్నేహితుడు. నీ హితవు కోరేవాడేనని యిప్పటికైనా గుర్తించుకోరాదా"

స్థాణువై పోయింది రాధ.

కొన్ని నిమిషాలు గడిచిపోయాయి.

"మాధవ్! నన్ను క్షమించు నాలో ముసురుకున్న చీకటిని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించావ్. నా కిప్పుడు కనువిప్పు కలిగింది. నీ మాట ప్రకారమే చేస్తాను. కాని నాదో చిన్న కోరిక."

"చెప్పు! నీకోసం యేమైనా చేస్తాను."

"నువ్వు త్వరగా పెళ్ళిచేసుకుంటానని నాకు మాటివ్వు చివరిసారిగా నిన్ను కోరుకునేది ఇదే!"

"చెప్పానుగా! ముందు నీ మీద నాకు నమ్మకం కుదరాలి."

"చాలు మాధవ్! ఆ చల్లని మాట చాలు" కన్నీళ్లు తుడుచుకుంటూ తృప్తిగా మాధవ్ ముహంలోకి చూసింది రాధ

"నాకు జ్ఞానోదయం కల్గించిన నీకెలా కృతజ్ఞత చెప్పాలో తెలియడంలేదు మాధవ్" అంటూ మనసారా అతని మొహంలోకి చూసి మాధవ్ పాదాలమీద వాలిపోయింది రాధ.

"చాలా ప్రొద్దు పోయింది. యింటికెళ్ళు!" అంటూ మాధవ్ అక్కడ నుంచి కదిలాడు.

వెళ్ళిపోతున్న మాధవ్‌ను తృప్తిదీరా చూస్తూ "నా మాట నిలబెడతావు కదూ మాధవ్!" అంది

అందుకు సమాధానంగా చెయ్యి వూపుతూ వెళ్ళిపోయాడు వస్తున్న ఆనంద బాష్పాలను తుడుచుకుంటూ రాధ అక్కడ నుంచి కదిలింది

★

---

## ప్రాచీన కుషాన్ రాజులు స్వర్ణ ప్రమాణం ప్రవేశ పెట్టారా?

మధ్య ఆసియా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లను పాలించిన ప్రాచీన కుషాన్ రాజులు స్వర్ణ ప్రమాణం ప్రవేశ పెట్టారనిపిస్తూంది - అంటున్నారు సోవియట్ నిపుణులు.

దక్షిణ ఉజ్బెకిస్తాన్‌లో కుషాన్ నగరం దల్వెర్జిన్ - తెపే తవ్వకాలు సాగిస్తున్న బృందం నాయకురాలు గాలినా పుగచెంకోవా ఈ వార్త చెప్పారు. ఆ నగరం తవ్వకాలలో పురాతత్వవేత్తలు 115 వస్తువులను సేకరించారు. వానిలో పది మేలిమి బంగారు కణిక లున్నాయి వానిమీద అంకెలూ, బొమ్మలూ, అక్షరాలూ వున్నాయి.

ఆ నాడు వాడుకలో వున్న తూకాలు, ప్రమాణాలు గురించి వీని నుంచి కొంత తెలుసుకోవచ్చు.

రోమనులు ప్రవేశ పెట్టిన మాదిరిదే స్వర్ణ ప్రమాణాన్ని కుషాన్ రాజు విమాకద్ఫిజ్ ప్రవేశ పెట్టాడని నమ్ముతున్నారు.